# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.8/2018

తేది. 17-01-2018

కామ్రేడ్!

## నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలతో

తేది. 18-08-2017న రెండవ సర్కిల్ కార్యవర్గ సమావేశములు అధిలాబాద్ పట్టణములో జరిగినవి వాటిని నిర్వహించుటకు సహకరించినవారందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆ తర్వాత తేది. 16-11-2017న సెక్రటేరియెట్ సమావేశం జరిగింది.

(2) తేది. 28-12-2017 నాటికి తెలంగాణ సర్కిల్ యూనియన్ ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అయ్యింది. ఈ సంవత్సర కాలంలో కొన్ని సమస్యలు పరిష్కరించుకున్నాము. దానికి సహకరించిన మీ అందరికీ విప్లవాభివందనములు. కానీ కొన్ని సమస్యలు ముఖ్యంగా సంగారెడ్డి, వరంగల్ మరియు నిజామాబాద్ జిల్లాలో ఆశించినంత మేరకు సమస్యలు పరిష్కరించబడలేదు, వాస్తవం. దానికి కారణాలేమైనా సర్కిల్ కార్యదర్శిగా బాధ్యత వహించుచున్నాను.

(3) 2018 సం॥నికిగాను సర్కిల్ యూనియన్ డైరీలు ముద్రించినది. దానికి ముఖ్యంగా సహకరించిన కా॥ యన్. వెంకటేశ్వర్లు, ఎ.సి.ఎస్. మరియు కా॥ దుర్గారావు జిల్లా కార్యదర్శి, ఖమ్మం గార్లకు కృతజ్ఞతలు. మరియు 2018 సం॥నికి టేబుల్ క్యాలెండర్లు ముద్రించినాము. దానికి పూర్తిగా బాధ్యత వహించిన కా॥ యన్. వెంకటేశ్వర్లు, ఎ.సి.ఎస్. గారికి కృతజ్ఞతలు.

(4) ఈ మధ్య కాలంలో ఖమ్మం జిల్లా కార్యదర్శి రూ. 1000/-లు మరియు కా॥ కె. కృష్ణారెడ్డి టి.టి. మంచిర్యాల వారు రూ. 2,000/-లు సర్కిల్ యూనియన్‌కు విరాళం ఇచ్చినారు. వారికి ధన్యవాదములు.

(5) తేది.01-01-2018 నుండి 2.6% ఐ.డి.ఎ. పెరిగింది. అంటే మొత్తం 126.9% 1-1-2018 నుండి అమలులోకి వస్తుంది.

(6) 3వ పేతన ఒప్పందం గురించి ఇంతవరకు తెలియజేసినదానికంటే భిన్నంగా మార్పులేమీ లేవు. 8వ రౌండ్ వేజ్ నెగోషియేషన్స్‌కు డి.ఓ.టి. నుండి అనుమతి రాలేదు. కానీ ఎగ్జిక్యూటీవ్‌ల పే రివిజన్‌పై బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు పంపిన ప్రతిపాధనపై డి.ఓ.టి.లో ఒక కమిటీ వేసినారని తెలిసింది. డి.ఓ.టి.లో మాత్రం 3వ పే-రివిజన్/ వేజ్ రివిజన్‌ను బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు ఇవ్వాలంటే బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సం॥ల నుండి 58కి కుదించాలనీ, వి.ఆర్.ఎస్.ను కూడా ఒప్పుకోవాలనీ, మరియు 0% ఫిట్‌మెంట్‌తో ఇవ్వాలనే ఆలోచనా విధానం బయటకు వచ్చింది. కానీ ఎక్కడ కూడా డి.ఓ.టి. గానీ, బి.ఎస్.ఎన్.ఎల్. పాలకవర్గం కానీ యూనియన్లతో చర్చించలేదు. మరియు పైన తెల్పిన ప్రతిపాధనలను కూడా వివరించలేదు, గమనించాలి. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ పే-రివిజన్‌పై యూనియన్లతో చర్చలు ప్రారంభించిన తర్వాత మాత్రమే వాస్తవాలు తెలుస్తాయి. ఇప్పుడే గందర గోళంలో ఉండకూడదని తెలియజేస్తున్నాను. నిజనిజాలు తెలియటానికి సమయం పడుతుంది.

(7) ముఖ్యంగా బి.ఎస్.ఎన్.ఎల్.లో టవర్ సబ్సిడరీ కంపనీని ఏర్పాటు చేయాలని కేంద్ర క్యాబినేట్ నిర్ణయించినది. ఇది మీ అందరికీ తెలుసు. సబ్సిడరీ కంపెనీ బి.ఎస్.ఎన్.ఎల్. అధిపత్యంతో పనిచేస్తుందని కూడా క్యాబినేట్ నోట్‌లో ఉన్నది. కానీ దీనికి భిన్నం సబ్సిడరీ కంపెనీకి శ్రీ అమిత్ యాదవ్, ఐ.ఎ.ఎస్. గారిని సి.యం.డి.గా నియమిస్తూ, ఉత్తర్వులు వచ్చింది. ఆ సి.ఎం.డి. గారు డి.ఓ.టి.లో రిపోర్టు చేసినారు. అదే ఉత్తర్వుల ప్రకారము బి.ఎస్.ఎన్.ఎల్. సి.ఎం.డి. , డైరెక్టర్ (హెచ్.ఆర్),

MBMR

డైరెక్టర్ (ఇ.బి), మరియు డైరెక్టర్ (సి.ఎం) గార్లు టవర్ కంపెనీలో బోర్డు మెంబర్లుగా ఉంటారని తెలిపింది. అంటే ఇది క్యాబినేట్ నిర్ణయానికి వ్యతిరేకం. దీన్ని బి.ఎస్.ఎన్.ఎల్.లో పనిచేస్తున్న అన్ని యూనియన్లు / అసోసియేషన్లు తీవ్రంగా వ్యతిరేకించుచున్నవి. దేశంలో బి.ఎస్.ఎన్.ఎల్.కు ఉన్న 66,000 సెల్ టవర్లను ఏదో పేరుతో ప్రైవేట్ వారికి కట్టబెట్టడానికి ప్రయత్నాలు కార్యరూపం దాల్చుచున్నవని తెలుస్తున్నది. టవర్ కంపెనీలో పనిచేయడానికి బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు ఏవో ప్రలోభాలు కూడా చూపుతున్నారని కూడా తెలిసింది, బి.ఎస్.ఎన్.ఎల్.లో ఉన్న యూనియన్లు మరియు అసోసియేషన్ల ప్రధాన కార్యదర్శులు తేది. 08-01-2018న ఢిల్లీలో సమావేశమై 3వ పి.ఆర్.సి. సాధించుటకు మరియు టవర్ కంపెనీ ఏర్పాటును రీ-బ్యాక్ చేయాలనే డిమాండ్‌తో ఒక కార్యక్రమాన్ని రూపొందించినారు. దీన్ని దేశంలో జిల్లా, సర్కిల్ మరియు కార్పోరేట్ ఆఫీసులలో అమలు చేయాలని కోరినారు.

ఎ) తేది. 30-01-2018 నుండి 5 రోజుల పాటు సత్యాగ్రహ కార్యక్రమాన్ని చేయాలని

బి) అదే రోజు నుండి వర్క్ ఎకార్డింగ్‌టు రూల్‌ను నిరవధికంగా అమలు చేయాలని.

సి) తేది. 12-01-2018 మొదలుకొని వారం లోగా డి.ఓ.టి. అధికారులను, మన కమ్యూనికేషన్ మంత్రి గారిని కలువాలని నిర్ణయించారు.

డి) అదే పనిగా ఎ.ఐ.టి.యు.సి., సి.ఐ.టి.యు, హెచ్.ఎం.ఎస్., బి.ఎం.ఎస్ మొదలగు సంస్థల, కేంద్ర కార్మిక నాయకులను కలువాలని నిర్ణయించారు.

ఇ) తేది. 23-02-2018న డి.ఓ.టి. ఆఫీసుకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించాలని కూడా నిర్ణయించినారు. వీటికి తోడుగా రీగల్ సళహాలు తీసుకొని పోరాటం చేయాలని కూడా ఆలోచిస్తున్నారు.

8. తేది. 31-08-2018 నుండి జరుగు సత్యాగ్రహ కార్యక్రమము మరియు వర్క్ ఎకార్డింగ్ టు రూల్స్ గూర్చి బి.ఎస్.ఎన్.ఎల్. యూనియన్లు, అసోసియేషన్ల జనరల్ సెక్రటరీలు ఈ క్రింది డిమాండ్లపై నోటీసు త్వరలో ఇవ్వగలరు.

1) 15% ఫిట్‌మెంట్‌తో తేది. 01-01-2017 నుండి 3వ పి.ఆర్.సి. ఇవ్వాలి.

2) పెన్షన్ రివిజన్ చేయాలి.

3) 2వ పి.ఆర్.సి.లోని మిగిలిన యున్న సమస్యలు పరిష్కరించాలి.

4) సబ్సిడరీ టవర్ కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి.

5) ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుండి 58 సం॥లకు తగ్గించరాదు. మరియు వి.ఆర్.ఎస్.ను తీసుకురావద్దు.

9. మన ఆల్ ఇండియా కాన్ఫరెన్స్ 14 మార్చ్ నుండి 16 వ మార్చి 2018 వరకు "గురునానక్ భవన్" (మున్సిపల్ కార్పోరేషన్) అమృత్ సర్‌లో జరుగును. సభా ప్రాంగణము ఏయిర్ పోర్టు నుండి 10 కి.మీ., బస్టాండ్ నుండి 200 మీటర్లు మరియు రైల్వే స్టేషన్ నుండి 3 కి.మీ. దూరంలో ఉంటుంది.

**విప్లవాభివందనములతో...**

భవదీయుడు

(signature)

**(ఎ. రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్
హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి .ఇ. – జిందాబాద్**

**కార్మికుల ఐక్యకత – వర్ధిల్లాలి**

**బి.ఎస్.ఎన్.ఎల్. లాంగ్ లీవ్**